రామ్‌సహాయ్ 1962 డిసెంబర్ 27వ తేదీన పదవినుండి సస్పెండ్ అయ్యాడు. ఐతే చార్జీని అప్పగించడానికి నిరాకరించాడు.

అల్జీర్స్ ఫ్రాం సైగాన్ ఉద్యమ సంస్థకు ప్రాతినిధ్యం ఇవ్వాలట

"పీపుల్స్ డైలీ" సంపాదకీయం

పారిస్, జూన్ 20 (ఎఫ్ పి)

దక్షిణ వియత్నామ్ ప్రజలకు ప్రాతినిధ్యం వహించే సరైన సంస్థగా నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ (జాతీయోద్యమ సంఘటన) ఆఫ్రో, ఆసియా రాజ్యాల శిఖరాగ్రసభలో పాల్గొనడాన్ని చైనా బలపరుస్తుందని "పీపుల్స్ డైలీ" నేటి ఉదయం సంపాదకీయం ప్రకటించింది.

దక్షిణ వియత్నామ్‌లో ఇప్పుడున్న ప్రభుత్వం అమెరికన్ చేతుల్లో కీలుబొమ్మల్లా వ్యవహరిస్తున్నదని, అందుచేత ప్రజలకు ప్రాతినిధ్యం వహించలేదని "పీపుల్స్ డైలీ" ప్రకటించింది.

వక్ఫ్‌బోర్డు హాస్టళ్ళ నిర్వహణకు 20 వేలు మంజూరు

హైదరాబాద్, జూన్ 21 (ఎ ఎస్ ఎస్)

వక్ఫ్ బోర్డు హాస్టళ్ళ మేనేజింగ్ కమిటీ నూతన అధ్యక్షుడుగా కాసిం నక్కుడు శ్రీ ఖాజా మొహియుద్దీన్ ఎన్నికైనారు కార్యదర్శిగా శ్రీ ఆర్. హసన్ హాషిమ్‌ను ఎన్నుకున్నారు. నిన్న జరిగిన నిర్వాహక సంఘం సమావేశంలో మరి 11 మందిని మేనేజింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

హాస్టళ్ల నిర్వహణకుగాను మేనేజింగ్ కమిటీ 20 వేల రూపాయలు మంజూరు చేసింది.

నూనె పంపిణీని ప్రభుత్వం చేపట్టాలని ఖాదీల్కార్ అభ్యర్థన

బొంబాయి, జూన్ 20 (పి టి.ఐ)

విదేశ నూనె కంపెనీల ప్రవర్తన దృష్ట్యా నూనె పంపిణీని ప్రభుత్వం చేపట్టాలని కాంగ్రెస్ పార్లమెంటు సభ్యుడు శ్రీ ఆర్. కె. ఖదిల్కర్ నేడు ప్రభుత్వాన్ని అభ్యర్థించారు

నిన్న ఇక్కడ జరిగిన బొంబాయి మోటారు ఆపరేటర్ల సమాఖ్య సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన పై అభ్యర్థన చేశారు

డిజిల్ ఆయిల్ సరఫరాలోని విదేశ కంపెనీలు ఇటీవల విధించిన కోతవల్ల మోటారు రవాణా పరిశ్రమ తీవ్రంగా దెబ్బతిగలదని, తత్ఫలితంగా వాణిజ్యానికి హాని కలుగగలదని ఆయన సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

నూనె పంపిణీని ప్రభుత్వం స్వీకరించడానికి గైకొనే చర్యలు సంపూర్ణంగా సమర్థించగలమని మోటారు ఆపరేటర్ల సమావేశం తీర్మానం ద్వారా ప్రకటించింది.

సెప్టెంబరు నెలాఖరున రాష్ట్రపతి ప్రాగ్ ప్రయాణం

న్యూఢిల్లీ, జూన్ 20 (పి టి.ఐ)

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ సెప్టెంబరు నెలాఖరులోయుగోస్లావియా చెకోస్లవేకియా, రుమేనియా, ఇథియోపియాలలో 15 రోజులు పర్యటన కార్యక్రమంపై బయలుదేరుతారు

ఆయన సెప్టెంబరు 30వ తేదీన బెల్గ్రేడ్ చేరుకొని అక్కడినుండి ప్రాగ్, బుఖారెస్ట్, అడిస్ అబాబాకు బయలుదేరుతారు అక్టోబరు 13వ ఇండియాకు తిరిగి వస్తారు.

పాకిస్తాన్ బడ్జెట్‌పై నిజామే ఇస్లామ్‌పార్టీ కార్యదర్శి విమర్శ

న్యూఢిల్లీ, జూన్ 20 (పిటిఐ)

పాకిస్తాన్ నిజామే ఇస్లామ్‌పార్టీ ప్రధాన కార్యదర్శి మౌలానా వరీద్ అహమ్మద్ పాకిస్తాన్ కొత్త కేంద్ర బడ్జెట్‌నువిమర్శిస్తూ, ఇదిమధ్య ఆదాయ వర్గాలపైన వేదలపైన ముఖ్యంగా తూర్పు పాకిస్తానిలపైన జరిపిన కుట్ర అని అన్నారు.

కిరసనాయిలుపై విధించినపన్నువల్ల తూర్పు పాకిస్తాన్‌లోని గ్రామస్థులలో 95 శాతం కష్టాలు గురి కాగలదని ఆయన నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నట్టు నేడిక్కడ తెలియవచ్చినది. వస్త్రాలపై పన్ను మినహాయింపువల్ల కూడా ప్రజలు నష్టపడగలరని ఆయన అన్నారు.

పాకిస్తాన్ అసెంబ్లీలో ప్రొర్రోగ్ చేసిన తర్వాత ప్రభుత్వం పూర్తిగా కార్యక్రమంలోనే ఉన్నదని మౌలానా విమర్శించారు.

మూడుసంవత్సరాలు వేచి తిరుగుబాటు చేసిన బౌమదీన్

న్యూయార్క్, జూన్ 20 (ఎ పి)

అల్జీరియా సైన్యాధికారి కర్నల్ హోవారి బౌమదీన్, అహమ్మద్ బెన్ బెల్లా పరిపాలనను తుదముట్టించడానికి దాదాపు మూడు సంవత్సరాలు నిరీక్షించాడు

బహుశ కష్టఫలితంగా 1962వ సంవత్సరం నవంబరు కాలంలో పాల్గొంచిన అల్జీరియా స్వాతంత్ర్యానంతరం సంప్రాప్తించిన [illegible] పరిస్థితులలో, బౌమదీన్, అయిన సైన్యం, బెన్ బెల్లా పదవీ [illegible] సమర్థించినాయి

[illegible] కోటి, 20 లక్షల మంది అల్జీరియా ప్రజలపై తన అధికారాన్ని సువ్యవస్థితం చేసుకోవడానికి, బెన్ బెల్లా చేసిన కృషిని వారు సమర్థించారు

అది ప్రమాదకరి దోహదం కలిగించే మైత్రి ఒకవాడు ఈ మైత్రి నిచ్చిన్నం కాక తప్పదని అల్జీరియా రంగాన్ని సన్నిహితంగా పరిశీలించినట్టి అనుభవ దక్షులైన పరిశీలకులు భవిష్యద్వాణిని చెప్పారు

విశేష సమ్మాహక ప్రచారంతో అల్జీరియాలో ఆసియా ఆఫ్రికా రాజ్యాల శిఖరాగ్ర మహాసభ జరుగబోయే తరుణంలో కర్నల్ బౌమదీన్ ఆయన సైనిక అనుచరులు పెద్ద దెబ్బ తీశారు. మూడవ ప్రపంచ విప్లవోద్యమాల నాయకత్వాన్ని తనకు కానై ఆరోపించుకొని, అల్జీరియాలో శిఖరాగ్రసభ జరుపడానికి బెన్ బెలా రంగస్థలాన్ని ఏర్పరిచాడు.

అల్జీరియా నూతన వాయకుడుగా రూపొందిన కర్నల్ బౌమదీన్ వాస్తవానికి అపరిచితమైనవ్యక్తి. మెడిటరేనియన్ సముద్రంలో కీలక ప్రాంతంలో వెలకొనిన అల్జీరియా ఇప్పటికిని ఆరిక రాజకీయ సమస్యలలో సమతమౌతూంది.

బౌమదీన్ వాస్తవమైన పేరు మహమ్మద్ బౌఖారూవో అల్జీరియా గెరిల్లా దళాలలో అయినదేరి, ఫ్రాన్సునుండి స్వాతంత్ర్యాన్ని సాధించడానికి పోరాటం జరుపుతూ ఆయన క్రమాభివృద్ధిగాంచాడు

కర్నల్ బౌమదీన్ ఒక ఉదీయమాన జారయని ఫ్రెంచి మిలిటరి పరిశీలనా శాఖ ఒక నివేదికలో అభివర్ణిస్తూ "గమనించి వుండవలసిన వ్యక్తి" అని పేర్కొన్నది

పోస్టు మెట్రిక్యులేషన్ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

హైదరాబాద్, జూన్ 20

షెడ్యూలుకులాలు షెడ్యూలు అపకటితజాతులు, తిరుగుడు జాతులు, తక్కువ ఆదాయ వర్గాల విద్యార్థులు పోస్టు మెట్రిక్యులేషన్ చదువులకు భారత ప్రభుత్వంఉద్దేశించిన నియమ, నిబంధనల మేరకు 1965-66సం॥ కాలానికి భారత ప్రభుత్వ స్కాలర్ షిప్పులు మంజూరు చేయబడతాయి. ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులు ఇప్పుడు పేక్కువ ఆదాయవర్గం విద్యార్థులుగా పిలువబడుతారు.

ఈ స్కాలర్ షిప్పులు మంజూరుచేసే అధికారం సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ది. విద్యార్థులు తమకు సంబంధించిన విద్యాసంస్థల ప్రధానాధికారుల ద్వారా హైదరాబాదు, తిలక్ రోడ్డు పైతుల్ -అమన్ ఇం. పం 927 పోస్టు బాక్సు నెం. 168 చిరునామాలోగల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్‌కు దరఖాస్తులను అందజేయాలి.

సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టరు కార్యాలయంలో (ఫ్రెష్ రెన్యూలు) దరఖాస్తులు అందవలసిన ఆఖరి గడువు జూలై 31 లేక 31 తేదీ తరువాత ప్రారంభించబడేకొన్ని ప్రత్యేకకోర్సుల విషయంలోమాత్రంఆలస్యపు తరగతులు పారంభించబడిన 15 రోజులలోగా దరఖాస్తులు అందవలసి ఉంటుంది.

విద్యా సంస్థలకు దరఖాస్తు పత్రాలను అందజేయడం జరిగుతుంది. విద్యార్థులు ఆయా విద్యాసంస్థల నుండి ఉచితంగా దరఖాస్తులు పొందవచ్చు. స్కాలర్ షిప్పులను పొందడానికిగల అర్హతలకు సంబంధించిన వివరాలు దరఖాస్తు పత్రాలలో (ఫ్రెష్, రెన్యూలు రెండింటి లోనూ అచ్చువేయబడి ఉంటాయి ఈ పేరాది రెన్యూలు దరఖాస్తు-కు ప్రత్యేక దరఖాస్తు పత్రాలు ఏర్పాటు చేయబడ్డాయి.

జమ్‌షెడ్ పూర్ వద్ద వడగాడ్పుల ఫలితంగా 28 మంది పిల్లల మృతి

జమ్‌షెడ్ పూర్, జూన్ 20 (పి టి.ఐ)

జూన్ 18 నాటికి గడచిన పదిహేను రోజులలో గంగా మైదానమంతటా నిరంతరంవీస్తున్న వడగాడ్పులఫలితంగా జమ్‌షెడ్ పూర్ పరిసర ప్రాంతాలలో నే 28మంది పిల్లలు మరణించారని నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

గతరెండు వారాలలో ఇక్కడి ఉష్ణోగ్రత 112 డిగ్రీలు.

పారిశ్రామిక సహకార సంఘాల సమాఖ్య త్వరలో ఏర్పాటు

న్యూఢిల్లీ, జూన్ 20 (పి టి.ఐ)

పారిశ్రామిక సహకార సంఘాలను ప్రోత్సహించి అభివృద్ధి పరచే నిమిత్తం అనధికార స్థాయిలో పారిశ్రామిక సహకార మూల జాతీయ సమాఖ్య త్వరలో ఏర్పాటు కానున్నది

ఈ విషయంలో ఇంకా ఎన్నో ఇతర ప్రతిపాదనలను కేంద్ర పరిశ్రమల మంత్రిత్వశాఖ సిద్ధపరుస్తున్నది.

సహకార పారిశ్రామిక వాడల అభివృద్ధి, సహకారి పారిశ్రామిక బ్యాంకులు ఇంజనీరింగ్ రసాయనికపరిశ్రమలు మొదలైన రంగాలలో సహకారప్రాతిపదికపై సంస్థల ఏర్పాటు పథకాలు కూడా ఈ ప్రతిపాదనలలో ఉన్నాయి.

సహకార పారిశ్రామిక వాడలను వివిధ రాష్ట్రాలలో ముఖ్యంగా మద్రాస్ ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర గుజరాత్‌లలో నెలకొల్పాలని సంకల్పించారు. మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఇప్పటికే కొన్ని ఉన్నాయి.

సహకార పారిశ్రామిక వాడలకు ఆర్థిక సహాయం అందజేయడానికి చర్యలు గైకొంటున్నారు. ఈ వాడలు విలువలు 60 శాతం వరకు రుణాలు మంజూరుచేయడానికిగాను జీవితభీమా కార్పొరేషన్‌తో ఏర్పాట్లు జరిగాయి. రాష్ట్ర ప్రభుత్వాలనుండి హామీపొందిన ఈ రుణాలు మంజూరు చేస్తారు.

దక్షిణ కొరియా మాజీ అధ్యక్షుడు సింగ్మన్ రీ అస్వస్థత

హోనోలూలూ జూన్ 20(రాయిటర్)

దక్షిణకొరియా మాజీ అధ్యక్షుడు సింగ్మన్ రీ రక్తనాళాలకు సంబంధించిన వ్యాధితో తీవ్రంగా అస్వస్థుడైన వాడు అయనను అస్పత్రికి తీసుకు వెళ్లారు. ఆయనకు రక్తం ఎక్కిస్తున్నారు.

ఆయన వయస్సు 90

ఆరవలి రైలు ప్రమాదంపై దర్యాప్తు

ఈ నెలలో 22 నుండి ప్రారంభం

విజయవాడ జూన్, 20 (పి.టి.ఐ)

నరసాపూర్ - నిడదవోలు ప్యాసింజరు నిడదవోలు నరసాపూర్ పెద్దాయి నుకు ఆరవల్లి స్టేషన్‌వద్ద జరిగిన సంఘటనపై రెంగుళూరు రైల్వేభద్రతశాఖ అడిషనల్ కమిషనర్ శ్రీ అర్జా భూషణ విచారణ జరుపుతారు. జూన్ 26వతేదీ 9 గంటలకు భీమవరంలో విచారణ ప్రారంభమవు తుందనివిజయవాడ డివిజనల్ మేనేజరు పెండెంట్ పత్రికటించారు.

ఆలపాటి మృతికి నిజామాబాద్ వర్తక సంఘం సానుభూతి

(ఆంధ్రభూమి విలేకరి)

నిజామాబాద్, జూన్ 20

నిజామాబాద్ వర్తకుల సంఘం శ్రీ మానసిరా గుప్త అధ్యక్షతన సమావేశమై, మున్సిపల్ పరిపాలన శాఖ చాయశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఆకస్మిక మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ తీర్మానించారు. ఆలపాటి వెంకట్రామయ్య మరణానికి సానుభూతి మూచవగా జూన్ 17వ తేదీనాడు మార్కెటు మూసి వేశారు.

డిగాల్‌తో చర్చల పట్ల హంఫ్రీ సంతృప్తి

పారిస్, జూన్ 21 (ఎ.ఎఫ్.పి)

అమెరికా ఉపాధ్యక్షుడు హ్యూబర్ట్ హంఫ్రీ నిన్న ఫ్రెంచి అధ్యక్షుడు జనరల్ డిగాల్‌తోగంటా యిరవై నిమిషాలపాటు సంభాషణలు జరిపినతర్వాత విలేకరులతో మాట్లాడుతూ చర్చలపట్ల తమ సంతృప్తిని ప్రకటించారు.

రాష్ట్రంలో మరొక నూలుమిల్లుకు లైసెన్సు మంజూరు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 21

ఆంధ్రప్రదేశ్‌లో నూలును ఉత్పత్తి చేయడానికి భారత ప్రభుత్వం ఈ వారం మరొక లైసెన్సును మంజూరు చేసింది. గుంటూరు జిల్లాలోని చీరాల సహకార స్పిన్నింగుమిల్స్, ఈ లైసెన్స్ పొందడంవల్ల అదనంగా 12 820 కదుళ్లను నెలకొల్పుతుంది.

ఇండియాలో వాణిజ్యావకాశాలు

న్యూయార్కు సమావేశంలో వివరణ

న్యూయార్కు, జూన్ 21

అమెరికన్ మేనేజిమెంటు ఎసోసియేషన్ వారు ఇక్కడ ఏర్పాటు చేసిన మూడురోజుల సమావేశంలో ఇండియాలోగల పెట్టుబడి అవకాశాలపట్ల అమెరికన్ వ్యాపారస్తులు ఆసక్తి చెల్లడించారు.

బుధవారంనాడు జరిగిన ఆఖరి సమావేశంలో మహారాష్ట్ర అధ్యక్షులు జార్జి డబ్ల్యు. నేలర్, ఇండియాలో పెట్టుబడులకు గల అవకాశాలను గురించి "ప్రోత్సాహకరమైన మాటలు చెప్పిన" భారత ప్రతినిధులకు కృతజ్ఞత తెలిపారు

పారిశ్రామిక అభివృద్ధి సలహాదారు అగు శ్రీ నేలర్ కోఆర్డినేటర్ ఇన్ కార్పొరేటెడ్ అంతర్జాతీయ వ్యాపారానికి వైస్ ప్రెసిడెంటు గానూ, జనరల్ మేనేజరుగానూ పనిచేస్తు ఉన్నారు. 75 మంది అమెరికన్ పారిశ్రామికవేత్తలు హాజరైన ఈ సమావేశంలో శ్రీ నేలర్ ఇట్లా ప్రసంగించారు.

"ఇండియా బాధ్యతాయుతమైన ఆర్థిక వ్యవస్థగల దేశంగా మేము గుర్తించాము. భారత ప్రభుత్వం ప్రజాస్వామ్య విధానాలకు కట్టుబడి ఉన్నది. ఇండియన్ సివిల్ సర్వీసు సమర్థవంతమైనది. భౌగోళికంగా కూడా అసియాలో వ్యాపారం చేయటానికి ఇండియా అనువైన కేంద్రం."

ఇండియాలో వ్యాపారం చేయటానికి లైసెన్సులు పొందటంలోగల చిక్కుల విషయంలో అవహగాహనకి రావు ఇవ్వవలదని అమెరికన్ పెట్టుబడిదారులకు నేలర్ ఇస్తూ శ్రీ నేలర్ ఇట్లా చెప్పారు. "ఉత్తమ వ్యాపార సంస్థను స్థాపించాలంటే పెద్ద కర్మకాండ ఉంటుంది. ఎక్కడైనా వాపస్సు ప్రక్రియ పెట్టుబడులు పెట్టాలంటే తతర్మకాండ అంతా జరిగి తీరవలసిందే

భారత ప్రభుత్వంవిదేశీకంపెనీలలో ఉన్నదే వ్యాపారాన్ని కోరుతున్న"దని చెబుతూ, శ్రీ నేలర్ "కాని పెట్టుబడిదారు ఇండియా విషయంలో అతీధిక శ్రద్ధ తీసుకోవాలి. ప్రతిపాదనలను జాగ్రత్తగా రూపొందించుకోవాలి అప్పుడే ఇండియా భాగస్వాముల నుంచి సహకారాన్ని పొందగలరు" అనిసలహా ఇచ్చారు.

ఇంకా ఈ సమావేశంలో ఎబీ ఎట్నా మెషీన్ కంపెనీ అధ్యక్షులు నెల్సన్ డి ఎబీ. జూనియర్, ఫిలిప్స్ పెట్రోలియం కంపెనీ మేనేజర్ ఎస్ ఎం. జాన్సన్, మాస్ క్రిస్టోఫర్ అండ్ కంపెనీ అధ్యక్షుడు జేమ్స్ హెచ్. హాఫ్‌మన్ ప్రసంగిస్తూ ఇండియాలో తమ వ్యాపారఅనుభవాలను పేర్కొన్నారు.

ఇండియాలో వ్యాపార విషయాలలో వీరు పూర్తిగా సంతృప్తి పొందారని శ్రీ నేలర్ చెప్పారు. "ఈ అమెరికన్ వాణిజ్యవేత్తలు అక్కడి కొత్త పరిస్థితులకు అనుగుణంగా వ్యవహరిస్తూ తమ కంపెనీకు ఇండియా చాలా అనుకూలమైనదిగా గుర్తించగలిగారు" అన్నారాయన.

ఈ సమావేశంలో మాట్లాడిన భారతీయ నిపుణులలో అలిండియా మార్కెటింగ్ ఎసోసియేషన్ వైస్ ప్రెసిడెంటు ధర్మ్ రామ్, న్యూయార్కులోని భారత్ పెట్టుబడుల కేంద్రం డైరెక్టరు ఎం. గోపాల మీనన్ ఉన్నారు.

డాక్టరును మించిన కమ్ప్యూటర్

లండన్, జూన్ 21

గొంతు వ్యాధులను నిర్ధారించడంలో డాక్టరు కంటే ఎక్కువ ఖచ్చితంగా పని చేసినది ఒక కమ్ప్యూటర్.

కమ్ప్యూటర్ ఎంత బాగా పని చేస్తుందో? ఎంత ఖచ్చితంగా పనిచేస్తుంది? అనే విషయాలు తేల్చే నిమిత్తం స్కాట్లాండ్, గ్లాస్కో రాయల్ ఇన్ఫర్మరీలో జరిగినది.

ప్రయోగం కోసం గొంతు వ్యాధుల వివరాలు సమర్పిత కమ్ప్యూటర్‌కు పని కల్పించినారు పరీక్ష చేసిన 88 మంది రోగులలో తమకాలమ యంత్రానికీ, డాక్టర్లకూ సవ్వయ్ చేసినారు ఇదివరకటి అనుభవం ప్రాతిపదికగానే డాక్టర్లు యంత్రమూ కూడా వ్యాధిని నిర్ధారించడం జరిగింది కమ్ప్యూటర్ ఇచ్చిన ఫలితాలు ఎక్కువ ఖచ్చితంగా ఉన్నవి.

ఆలపాటి మృతికి విజయవాడ మున్సిపాలిటి సంతాపం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

విజయవాడ, జూన్ 21

విజయవాడ పురపాలక సంఘంఅత్యవసర సమావేశం, చైర్మన్ శ్రీ ఎస్. ఎం. ఎ. ఖుదూస్ అధ్యక్షతనజరిగింది.

మున్సిపల్ పరిపాలనాశాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య ఆకస్మిక మరణానికి సంతాపం వెలిబుచ్చుతూ ఈ సమావేశంలో తీర్మానించారు.

ఆలపాటి వెంకట్రామయ్య వివిధ రంగాలలో, వివిధ హోదాలలో చేసిన సేవను ఉగ్గడిస్తూ, ఆయన ప్రతిభావంతుడైన ఉత్తమశ్రేణి రాజకీయవేత్తయని అభివర్ణించారు.

ప్రజలతో సన్నిహిత సంబంధాలు అవసరం

శ్రీమతి ఇందిరాగాంధి ఉద్బోధ

కోయంబత్తూరు, జూన్ 21 (పిటిఐ)

ప్రజానీకంతో గల సంబంధాలే కాంగ్రెస్ పటిష్టతయ సమాచార బ్రాడ్ కాస్టింగు శాఖ కేంద్రమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ఇక్కడ నిన్నటి రోజున చెప్పారు.

తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ రజతోత్సవ సమావేశంలో శ్రీమతి గాంధి ఉపన్యసిస్తూ, కాంగ్రెస్‌ను ఎత్తివేయాలని భావించే ప్రజలు కొందరున్నారన్నారు.

దేశ సరిహద్దులోను, దేశంలోను క్లిష్టతర సమస్యలను యెదుర్కొనవలసిన సమయంలో సమైక్యత, సుపటిష్టతగల పార్టీ వుండడం అవసరమని ఆమె వక్కాణించారు

కాబట్టి కాంగ్రెసు వాదులు ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగియుండడంవల్ల కాంగ్రెసుపార్టీ శక్తివంతం కాగలదని ఆమె చెప్పారు.

కొన్ని రాష్ట్రాలలో కాంగ్రెసు వాదులలో గల అంతరంగిక విభేదాలను గురించి శ్రీమతి ఇందిరాగాంధి ప్రస్తావిస్తూ వీటిని కేవలం పరిణామ దశలుగా పరిగణించాలన్నారు.

కాంగ్రెసు బలహీనతకు దీని విధానం కారణంకాదు. ఎందువల్లనంటే కాంగ్రెస్ విధానం శ్రద్ధాసక్తులతో అమలు పరచబడుతూంది. అనవసరపు కాంగ్రెసు నిర్వహించ దలచుకొనిన విధానాలలో సగభాగం పూర్తియైనప్పటికి ఎక్కువ మార్పు కనిపించేది. కాని దీనివల్ల కాంగ్రెస్ ఏమీ చేయలేదని అర్థంకాదని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

విదేశాలలో విస్తృతంగా పర్యటన చేసిన తరువాత, మనదేశం సాధించినది అమెరికా సాధించినదానితో పోలిస్తే యెంతమాత్రం తక్కువగాదనే అభిప్రాయం కలిగిందని శ్రీమతి గాంధి వక్కాణించారు. కాని ప్రజల సహకారంతో సాధించవలసింది అపారంగా వుంది

భాషాసమస్య

సమాచార ప్రసార బ్రాడ్‌కాస్టింగ్ శాఖ కేంద్రమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న సాయంత్రం ఇక్కడ ఒక బహిరంగసభలో ఉపన్యసిస్తూ భాషాసమస్య అల్పమైన సమస్యయని ఇది దురభిప్రాయాలవల్ల ఉత్పన్నమైందని చెప్పారు.

ఉప్పుడు ఏర్పాటయిన ముదలియార్ కమిటీ అభిప్రాయాలను తొలగించి కాని అభివృద్ధి ఫలితాలను కార్యనిర్వాహణ భారమును సమంగా పంచుకోవడానికి దేశ ప్రజలు యావన్మంది సోదర భావంతో మసుగడ సాగించడానికి దోహదకరమైన పద్ధతులను రూపొందించాలని ఆమె పేర్కొన్నారు.

దేశంలో అధిక వ్యవహార ప్రజలకు అవగాహనమయ్యే భాష గమక హిందీ వ్యవహార భాషగా నిర్ణయించబడింది. ప్రజలు నేర్చుకొనడానికి ఇది సులభమైన భాష తమిళాన్ని వ్యవహార భాషగా పార్లమెంటు నిర్ణయిస్తే తాను సంతోషిస్తానని ఆమె చెప్పారు.

దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలను సన్నిహిత పరచడానికి ఒక భాషను వ్యవహార భాషగా నిర్ణయించాలి.

ఇదే విధంగా ఒక దేశాన్ని ప్రపంచంలోని ఇతర దేశాలతో సన్నిహిత పరచడానికి ఒక భాషను వ్యవహారభాషగా నిర్ణయించడం అవసరమని శ్రీమతి ఇందిరా గాంధి చెప్పారు.

నేను ఒక్క భాషపట్ల తనకు ప్రత్యేకాసక్తి లేదని. కాని దేశసమైక్యతను కాంక్షిస్తున్నానని కేంద్రమంత్రి పేర్కొన్నారు. తమిళనాడ్‌లో తాను చేసే ఉపన్యాసాలను ప్రతి పత్యాయం అనువాదం చేయవలసివస్తున్నందుకు ఆమె నిరాశ వెలిబుచ్చారు.

మల్లాంలో సోమేశ్వర స్వామి కళ్యాణోత్సవం

మల్లాం, పిఠాపురం జూన్ 21

పిఠాపురం తాలూకా మల్లాంలో శ్రీ సోమేశ్వర కళ్యాణ మహోత్సవ పండగ్రంథంలో యి నెల 9వ తేదీనుండి 15వ తేదీవరకు జరిగినవి. పండిత సభలు వేదాంతగోష్ఠులు జరుపబడినవి. 9వ తేదీ ఉదయం జాతీయ జీవనము దేశాలయ ముఖ్యప్రాముఖ్యతనుగురించి శ్రీ మధుసూదన్ మూర్తిశాస్త్రి. చిలుకూరి పాపయ్యశాస్త్రి ఉపన్యసించారు. మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ వేదార్థ భాష్కరవేమళ్ళ సూర్యప్రకాశశాస్త్రి ఆర్ష విద్యాభూషణ ఇతనివల్ల భువిపురుషోత్తం హిందూ సంస్కృతి విశిష్టత గురించి ఉపన్యసించారు.

సభకు శ్రీమహీధర జగన్మోహనరావు అధ్యక్షత వహించారు.

10వ తేదీ ఉదయం కాలవ్యాపి శ్రీ వారణాసి సుబ్రహ్మణ్య శాస్త్రిగారు భారతీయ దర్శనములనుగూర్చి ఉపన్యసించిరి పిఠాపురం, పెద్దాపురంప్రాంత చారిత్రక విశేషములనుగూర్చి శ్రీశాళ్ళ బండి సుబ్బారావు వివరించారు.

11వ తేదీ ఉదయం శ్రీ మాతృభూమి భావవాదాన్యుడు మహాభారతము గురించి, శ్రీ మహీధర జగన్మోహనరావు భారతీయ సంస్కృతి విశిష్టత గురించి ప్రసంగించారు.

12వ తేదీ శంకర అద్వైతంగురించి విద్వత్కవి శ్రీ వెంపరాల సూర్యనారాయణశాస్త్రి భగవంతునిగురించి శ్ర

వాణిజ్య భూమి

250 కోట్ల రూపాయలమేరకు మరి రెండు కొత్తరుణాల సేకరణ: కేంద్రం ప్రకటన

బొంబాయి, జూన్ 21 (పి. టి. ఐ)

నేడు భారత ప్రభుత్వం 6 సంవత్సరాలకు, 25 సంవత్సరాలకు పూర్తి అయ్యే రెండు కొత్తరుణాలను ప్రకటించింది. వీటి మొత్తంలువ 250 కోట్ల రూపాయలు.

ఈ సంవత్సరం జూలై నెల ఒకటవ తేదీన ఈ రుణాల సేకరణ ప్రారంభమై 31వ తేదీన పూర్తి అవుతుంది లేదా ఎప్పుడు 250 కోట్ల రూపాయలు పూర్తవుతాయో అప్పుడు ఆపివేయబడుతాయని రిజర్వుబ్యాంకు నేడు ఒక పత్రికాప్రకటనలో వెల్లడి చేసింది.

ఈ రుణాలు:-

1. 4 1/2 శాతం రుణం (1971) అమ్ముకపుధర 99-50 (మాటికి)
2. 5 1/2 శాతం, (1990) 100-00 (మాటికి).

పగడు రూపంలోగాని, చెక్కుల రూపంలోగాని, సేవింగ్స్ ప్లాన్ సర్టిఫికెట్ సెక్యూరిటీల రూపంలోగాని (3 1/2 శాతం 1966) ఈ రుణాలు స్వీకరించబడుతాయి.

ఈ కొత్తరుణాలపై ఈ సంవత్సరం జూలై ఒకటవ తేదీనుండి వడ్డీ లెక్కకట్టి ఇస్తారు. వడ్డీ సొమ్మును జనవరి ఒకటవతేదీ, జూలై ఒకటవతేదీలను తెల్లిస్తారు. ఈ వడ్డీ మొత్తాలపై ఇన్‌కమ్‌టాక్స్ అక్టు 1961 ప్రకారం అధ్యయంపన్ను చెల్లించవలసి ఉంటుంది

పైన పేర్కొనబడిన రుణాల మొత్తంపై 10 శాతం మేరకు ఎక్కువ రుణం పేరుతో పేర్కొనే హక్కు ప్రభుత్వానికి ఉంటుంది.

హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, జూన్ 21

నేడు కూడా హైదరాబాదుస్టాక్ ఎక్స్ఛేంజీలో వ్యాపారం ఏమీజరగలేదు. అన్నికంపెనీల షాటాలముగింపుధరలు క్రిందటి ముగింపు ధరల స్థాయిలోనే ఉన్నాయి.

ముగింపు ధరలు (జూన్ 21)

అరివరి షాటాల జాబితా:-

చెక్‌స్టయిల్స్: ఆజమ్‌జాహి 47-00 డి.సి.ఎం, 65-00, ఎమ్.ఎస్ కె 1-50 సిల్క్‌సిల్క్ 6-31, ఉస్మాన్ సాహి 52-00 సూర్యా మిల్స్ 10-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00, వెస్టగన్ చెక్‌స్టయిల్స్ 75-00, తెలంగాణా 10-00. అల్విన్ మెటల్స్ 11-31, హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ 20-00, హైదరాబాదు కన్‌స్ట్రక్షన్ (కొంత భాగం చెల్లించినది) 7-50, మోపెడ్స్ ఇండియా 10-00, ఆంధ్రా ఫౌండ్రి 7-50. కెమికల్ అండ్ ఫార్మ్యూటికల్ 16-00, కెమికల్ ఫిల్టర్స్ 7-50, ఎలెక్ట్రోకెమికల్ అండ్ సింథెటిక్స్ 4-62, కోరమాండల్ ఫిర్టిలైజర్స్ 10-12. సింగరేణి 9-75; వజీర్ సుల్తాన్ 32-50; తుంగభద్రా ఇండస్ట్రీస్ 10-00 హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 5-75; ఆస్బెస్టాస్ సిమెంట్ 36-00; పోటిస్ 12-00; పవ్యమ్ సిమెంట్ 100-00; ఇండియన్ టెలాసేటర్స్ 100-00; ఆటోఫిలిమిటెడ్ 47-00; సిర్పూర్ పేపర్ 11-12 నిజామ్‌సుగర్ 58-40.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:- ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం 1976) 97-25; 4 1/2 శాతం (1974) 97-75; 4 1/4 శాతం (1970) 97-00; (1972) 93-00; 4 శాతం (1967) 97-00; (1968) 97-00; (1969) 96-50; (1971) 96-25.

హైదరాబాదుస్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-00.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు:- 4 1/4 శాతం (1970) 92-00; 4 3/4 శాతం (1975) 94-00.

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 7 శాతం 900-00.

ప్రిఫరెన్స్ షాటాల జాబితా:-

నిజామ్‌సుగర్ 5 శాతం 19-75; నిజామ్‌సుగర్ 4 శాతం 15-00; సిర్పూర్ పేపర్ 6 శాతం 82-76; సిర్పిల్క్ 6 శాతం 125-00' వజీర్ సుల్తాన్ 7 శాతం 89-75; పవ్యమ్ సిమెంట్ 9.8 శాతం 100-00; ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00; సూర్యలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00, వెస్టగన్ చెక్‌స్టయిల్స్ 9.5 శాతం 100-00, ఆంధ్రాఫౌండ్రి 9.8 శాతం 75-00.

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00, ఎస్. ఎస్. 6 శాతం 220-00.

యూనిట్ రేటు

రేపటి రోజున (22వ తేది) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు అయిదేసైపైసలు పెంచబడింది

అమ్ముకపురేటు 10-65. తిరిగి కొనుగోలు రేటు 10-15.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, జూన్ 21

నేడు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం నిలకడగా పోగి ఇండియన్ ఐరన్స్, టెక్ స్టీల్ మెషినరి షాటాలలో లేశాలు విరివిగా జరిగాయి. మిగిలిన కంపెనీల షాటాల ధరలలో పెద్ద మార్పులు ఏమీజరగలేదు. ఇండియన్ ఐరన్స్ షాటాలధర 25-94వద్ద ప్రారంభమై 25-92వద్ద ముగిసింది టెక్ స్టీల్ మెషినరి షాటాలలో 22-66 వద్దనే లేశాలు సాగాయి.

ముగింపు ధరలు (జూన్ 21)

క్లియర్డ్ సెక్యూరిటీలు:-

బిర్లా జనవరి 27-25 డన్‌లప్ రబ్బర్ 24-66 గెస్టకీన్ విలియమ్స్ 21-69, హిందుస్తాన్ మోటార్స్ 16-72 ఇండియన్ అల్యూమినియమ్ 30-19, ఇండియన్ కాపర్ 2-89 కోరామ్ ఇండస్ట్రీస్ 23-58 ఒరిస్సా సిమెంట్ 9-87 ఓరియంట్ పేపర్ 33-90 రోహ్‌టాస్ ఇండస్ట్రీస్: 8-53, టెక్ స్టీల్స్ మెషినరి 23-25,

వాన్ క్లిస్టర్ సెక్యూరిటీలు:-

3 శాతం (1966) 56-85, 3శాతం గవర్నమెంట్ పేపర్ 93-00, 3శాతం (1970-75) 88-25, 3-3/4 శాతం (1968) 99-00, 4 శాతం (1969) 89-45, 3-3/4 శాతం (1999) 99-10 3 శాతం ఉత్తర ప్రదేశ్ (1961-66) 95-00

కాంటాక్ట్: కాపర్ కామర్స్ 18-50 కాస్మోస్ 5-25

బొగ్గు: బెంగాల్ 210-00 భల్లారా

జనవరి: కిన్నిన్ 86-00, మేగ్నా 8-94.

సిమెంట్స్: పోర్ట్‌ల్యాండ్ 2-62.

కెమికల్స్: జిల్యాలీ 28-87

ఇండియన్ ఆర్ ఫ్లాటిస్ 21-32

ఎలెక్ట్రికల్: కరకర 14-25.

ఇంజనీరింగ్: కంపెనీలు: బ్రిటానియా 9-31, కలకత్తా స్టీల్ 12-50.

ఇన్సులేషన్: న్యూ ఏషియాటిక్ 6-69

మిశ్రమ జాబితా: అపోసిమెటెడ్ బ్యాట్ 24-00, అపోసిమెటెడ్ హోటల్స్ 11-19. బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 9-12 బాల్మర్ లారి 208-00, టీ: ఆంగ్లియా ప్లాంటేస్ 7-25 గుడ్ ఇయర్ ఇండియా 17-19, హిందుస్తాన్ అల్యూమినియమ్ 13-62, ఇంటెక్ మైర్స్ 6-65, ఇండియన్ టూల్ అండ్ వెయిల్ 6-31 ఇండియన్ ఆక్సిజన్ 20 44 జె పి సింథెటిక్స్ 11-50 ఫిలిప్స్ ఇండియా 28.31. బ్యాలీ ఇండియా 118-00, పాలీ కెమికల్ 15-00, స్టార్ కంపెనీ 88-00. యూనానియన్ కార్బైడ్ 27-25.

కోయల్ పోర్టర్: మిడ్నపూర్ ఇమ్లీ 11-50.

పామిన్: అస్సామ్ 2-62.

మిస్సింగ్: ఇండియా నైట్రోఎస్ 5-87

మర్చెంట్: బెల్టుండ్ 8-75.

టీ: బిర్రా 155-00.

ప్రిఫరెన్స్ షాటాలు:-

బాలియా సిమెంట్: 7-57.

మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజి

మద్రాసు, జూన్ 21

ఈవారం మద్రాసు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం నేడు చాలా మరుకుగా ప్రారంభమైంది ధోరణి నిలకడగాఉంది దక్కన్ సుగర్స్ షాటాల ధర 5 పైసలు పెరిగింది

పాంటెలిన్స్‌లో కొన్ని షాటాలధర లలో మార్పు లేకపోగా కొన్నిరకాల షాటాల ధర ఒక్క పైస మాత్రం పెరిగింది

టెక్‌స్టయిల్స్‌లో కాస్ ఇండియా పిస్కోజీ షాటాల ధర 1-50 పెరగగా తిరువాన్కూర్ రేయాన్స్ షాటాలధర 35 పైసలు పెరిగింది.

మిశ్రమ జాబితాలో అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18 పైసలు ఇండియా సిమెంట్స్ షాటాల ధర 18 పైసలు పెరిగాయి.

ముగింపుధరలు (జూన్ 21)

కాయిరాజాబితా:-

దక్కన్‌సుగర్ 9-85. బ్లూమౌంటెన్ 2-07 కొచ్చిన్ మలబార్ 5-45 కర్నూలిటెక్స్ కాఫీ 25-40, కొత్తర్ లాసీబ్యాలీ 2-95 పెరియకరుమలై 3-46, లక్ష్మి 124-50, మదురై 82-00 కాస్ ఇండియా పిస్కోజీ 118-50. తిరువాన్కూర్ రేయాన్ 17-00, అల్యూమినియమ్ ఇండస్ట్రీస్ 18-25, బాల్మియాసిమెంట్ 18-40 ఇండియా సిమెంట్ 5-05 మెట్టూరు కెమికల్ 12-64.

నగదు జాబితా.

సెక్యూరిటీలు:- భారత ప్రభుత్వ రుణాలు 4 1/2శాతం (1985) 98-10 4 1/2 శాతం (1986) 99-90, మద్రాసు ప్రభుత్వరుణాలు 4 1/4 శాతం (1970) 98-25; 4 1/4 శాతం (1972) 91-90; 4 1/2 శాతం (1974) 92-12.

బ్యాంకులు - ఇండియన్ బ్యాంకు 151-50; ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు, 187-00, పంజాబ్ నేషనల్ బ్యాంకు 20-12

మగర్స్: ఆంధ్రా 11-65, కాపేరి 90-00. ఇ. ఐ. డి, 32-85 కె. పి. పి.

సముద్ర శాస్త్రం బోధనకు సంస్థ

నాలుగవప్రణాళికలో నెలకొల్పనున్నట్టు వెల్లడి

హైదరాబాద్, జూన్ 21 (పి ఐ టి)

నాలుగవ ప్రణాళిక కాలంలో కొచ్చిన్‌లో సముద్ర శాస్త్రంలోనిలన్నిహంగులుగల ఒక సంస్థను నెలకొల్పడం జరుగుతుందని నేషనల్ జియోఫిజికల్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ హరిసాయణ్ నేడిక్కడ పత్రికావిలేఖరులకు చెప్పారు భారత దేశంలో నెలకొల్పబోయేయీవిధమైన సంస్థలలో ఇదే ప్రథమం.

ఈసంస్థలోని కొన్ని విభాగాలు ఇప్పుడు పనిచేస్తున్నాయి హిందూమహాసముద్రంలో జరిగే పరిశోధన కార్యక్రమంలో కూడా యీ సంస్థ పాల్గొంటుంది అమెరికా, రష్యా, బ్రిటన్, జర్మనీ మొదలైన దేశాలతో పాటు మొత్తం 14 దేశాలుపాల్గొంటూ మహాసముద్ర పరిశోధనలలో పాల్గొంటున్నాయి

నాలుగవ ప్రణాళిక కాలంలో దేశంలో సమగ్రంగా భూగర్భ పరిశోధనలు జరపడానికిగాను ఎన్. జి. ఆర్ ఐ. ఒక కార్యక్రమాన్ని రూపొందించినదని డాక్టర్ హరిసాయణ చెప్పారు

జియోమాగ్నెటిజమ్ జియోఎలక్ట్రిసిటి, భూమ్యాకర్షణ సెయిస్ మాలజీ మొదలైన రంగాలలో యీ సంస్థ పరిశోధనలు జరపాలని ప్రతిపాదించినది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యీ సంస్థ పరిశోధనా గారాలను లైబ్రరీ భవనాలను, ఎనిమిది గృహాలను నిర్మించడానికి 150 ఎకరాల భూమి విశాలం యిచ్చినదని డాక్టర్ హరిసాయణచెప్పారు. మహారు రెండు సంవత్సరాలలో, 24 లక్షల రూపాయల వ్యయంతో యీ భవనాల నిర్మాణం పూర్తికాగలదని చెప్పారు.

ముఖ్యమంత్రితో మహాదేవసింగ్ చర్చలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ జూన్ 21

పబ్లిక్ వర్క్స్, ఎలక్ట్రిసిటి, వాటర్ వర్క్స్ శాఖల కార్మికుల అభ్యర్థనల విషయంలో శ్రీ బి. ఎస్. మహాదేవసింగ్ చేసిన ప్రతిపాదన గురించి కార్మిక మంత్రితో చర్చించడానికి ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు తన అంగీకారం ప్రకటించారు.

మళ్లీ రేపు కాను ముఖ్యమంత్రిని చూడగలనని శ్రీ మహాదేవసింగ్ తెలిపారు.

కార్మికుల అభ్యర్థనలను ప్రభుత్వంచేత అంగీకరింప జేయడానికి శ్రీ ఎస్. బి. గిరి నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి ఎనిమిదవ రోజు శ్రీ గిరికి జ్వరం ఉన్నట్టు చాలా బలహీనంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

కార్మికుల అభ్యర్థనలకు సానుభూతిగా వరంగల్ ఎలక్ట్రిసిటీ కార్మికులు సమ్మె జరుపగలరని తెలియ తేస్తూ అక్కడి విద్యుచ్ఛక్తి కార్మిక సంఘాధ్యక్షుడు శ్రీ రాజేశ్వరరావు ఒక టెలిగ్రామ్ పంపారు

శ్రీ గిరి పట్ల సానుభూతి మాదకంగా విజయవాడ పి.డబ్ల్యు. డి వర్క్‌షాప్‌కు చెందిన 10 మంది కార్మికులు ఒక రోజు నిరాహార దీక్ష జరుపుతున్నారు.

నేడు శ్రీ గిరిని కలుసుకున్న వారిలో ప్రముఖ కార్మిక నాయకుడు శ్రీ ఎం. విశ్వనాథం ఉన్నారు.

పెరుగు	139-00	140-00
ఆముదాలు	77-00	81-00
ప్రత్తిగింజలు	50-00	51-00
పెద్దశనగపప్పు	115-00	117-00
చిన్నశనగపప్పు	97-00	100-00
మినప పప్పు	82-00	87-00
పెసరపప్పు	105-00	115-00
కందిపప్పు	126-00	127-00
సరిపెసరపప్పు	110-00	111-00
రవియాలు కొత్తవి	165-00	175-00
యిలాకాయ	95-00	
మూసె (10 కేజీలు)	—	—

బొంబాయి మార్కెటు

సోమవారం, 21-6-65

వెండి రెడి		297-50
పుదీన		96-00
పొదరపం		4600-00
కర్పూరం		29-00
రాగి		920-00
సీసం		490-00
తగరం		802-00
తుత్తునాగం		460-00
కొబ్బరి మూసె		42-75
మిరియాలు		212-00
లవంగాలు		350-00

మూసెగింజలు రెడి

వేరుశెనగ పెద్దవి		61-75
నిజాం		62-50
కోరమాండల్ రెడి		65-00
అవిశె పెద్దవి		52-37
అవిశె చిన్నవి		51-00
ఆముదాలు పెద్దవి		40-87
ఆముదాలు (మహాసీ)		41-87
వేరుశెనగ మూసె		24-50
అవిశె మూసె		21-00
ఆముదము (మొదట)		19-10
ఆముదము (రెండు)		18-95

నూనెగింజల మార్కెట్

బొంబాయి, జూన్ 21

ఆముదాలు (సెప్టెంబరు) ప్రారంభధర 80.95. ముగింపుధర 81-35 (జూన్) వ్యాపారంలేదు

వేరుశెనగ రెడి 61-75. వేరుశెనగ మూసె 24-50.

అవిశెలు (జూన్) 104-75, (సెప్టెంబరు) 100-60

హైదరాబాద్ జూన్ 21

రెడి ధరలు:-

ఆముదాలు 88-00 ఆముదం 17-00, వేరుశెనగ 106-00 వేరుశెనగ మూసె 24-00 వేరుశెనగ కేకు 85-00

నగరమార్కెట్

కె.జయప్రకాశ్ రామ్ అండ్ కంపెనీ

ఫోన్: 41255

100 కి.మీ. గ్రాముల మూకట

సోమవారం, 21-6-1965

తెల్ల జొన్నలు	69-00	72-00
దస్టి జొన్నలు	60-00	71-00
పచ్చ జొన్నలు	60-00	64-00
సమపు	85-00	122-00
కందులు	82-00	90-00
ఎర్రకందులు	66-00	71-00
పెసలు	78-00	84-00
మినుములు	52-00	66-00
శనగలు	108-00	110-00
ఉలవలు	56-00	59-00
బెల్లం	80-00	48-00
మిర్చి	170-00	200-00
చింతపండు	120-00	180-00
ఉల్లిగడ్డ	13-00	16-50
గోధుమలు	110-00	180-00
ఎర్రగోధుమలు	90-00	95-00
మక్కగోధుమలు	105-00	108-00
కుసుమలు	72-00	75-00
నువ్వులు	140-00	185-00

యిలాకాయలు

ఆరోపణలు రుజువైతే పంజాబ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా

శ్రీ రామ్‌కిషన్ ప్రకటన

చండీగఢ్, జూన్ 21 (పి.టి.ఐ)

ఒక వర్గ నాయకుడుగా బలాన్ని పెంచుకోడానికి కాని కాంగ్రెస్ లో పళ్ళులను చేర్చుకోడానికి కాని ప్రత్యక్షంగా లేక పరోక్షంగానైనా పదవి అధికార యంత్రాంగాన్ని ఉపయోగించుకొనడానికి యత్నించాడనే ఆరోపణను పంజాబ్ పి. సి. సి. కార్యకర్తలు రుజువు చేస్తే ముఖ్యమంత్రి పదవినుండి వైదొలగ డానికి సిద్ధంగా ఉన్నానని శ్రీ రామ్‌కిషన్ నేడు ఇక్కడ అన్నారు.

తమపైన, తమ మంత్రివర్గంపైన పి. సి. సి. అధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు చేసిన ఆరోపణలపై కార్యాన్వేషణ జరుపుతూ ఆయన పై విధంగా సంసిద్ధత ప్రకటించారు.

కాంగ్రెస్ నిబంధనలను కాని, పార్టీ క్రమశిక్షణను కాని తాను ఉల్లంఘించి వున్న పక్షంలో వారు తమపై అవిశ్వాస తీర్మానం తీసుకురావచ్చని పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

ఐదవ ఉక్కుఫ్యాక్టరీ స్థలంగురించి ఇప్పుడే ఊహాగానం తగదు

ఉక్కు వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ జూన్ 21 (పి.టి.ఐ)

ఐదవ ఉక్కు కర్మాగారం ఎక్కడ నెలకొల్పాలనే విషయమై ఆంగ్లో-అమెరికన్ సహాయక సంస్థ చేసిన సిఫారసును గురించి ఊహాగానాలు చేయడం ఇప్పుడప్పుడే తగదని ఆసంస్థ తన నివేదికను భారత ప్రభుత్వానికి ఇంకా అందజేయవలసి ఉన్నదని ఉక్కు వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రతినిధి నేడిక్కడ ప్రకటించారు.

కాంబోడియా-థాయ్ సైనికుల మధ్య సంఘర్షణ

బాంకాక్, జూన్ 21 (రాయిటర్)

కాంబోడియా సేనలు సరిహద్దును దాటివచ్చిన కారణంగా థాయ్‌లాండ్ సరిహద్దు భద్రతా బలాలకూ, వారి మధ్య నిన్న రెండుపార్శ్వ సంఘర్షణ సంభవించినట్టు బాంకాక్ ప్రభుత్వాధికారి నేడు తెలిపారు.

ఈ సంఘర్షణలో పలుగురు కాంబోడియా సైనికులు మరణించారు. ఈ సంఘర్షణలను పురస్కరించుకొని సరిహద్దు పోలీస్ దళాన్ని పన్నెండంగా ఉంచినట్టు ఆయన తెలిపారు.

ఆగ్నేయ ప్రాంతంలోని క్లాంగాయ్ జిల్లాలో జరిగిన సంఘర్షణలో థాయ్‌లాండ్‌కు చెందిన ఒక సైనికుడుకూడా గాయపడినట్టు ఆ అధికారి తెలిపారు.

ఇండియా, థాయిలాండ్ మధ్య రేడియో టెలిఫోన్ సౌకర్యం

కలకత్తా, జూన్ 21 పి.టి.ఐ

ఇండియా థాయిలాండ్ దేశాల మధ్య నేరుగా రేడియో-టెలిఫోన్ సౌకర్యం ఏర్పాటైనది కొత్త పద్ధతిను ప్రారంభం సందర్భంగా కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ ఉపమంత్రి శ్రీ భగవతి థాయ్ లాండ్ కమ్యూనికేషన్స్ ఉపమంత్రి వయ్‌సురిన్ విసెన్‌కుల్ పరస్పరం అభినందనలు తెలియజేసుకున్నారు

శరావతి ప్రాజెక్టువద్ద రెండవ యంత్రానికి ప్రారంభోత్సవం

సిమోగా, జూన్ 20 (పి టి ఐ)

శరావతి హైడెల్ ప్రాజెక్టువద్దవచ్చే వాలుగు సంవత్సరాలలోనూ మరో ఎనిమిది విద్యుదుత్పాదక యంత్రాలను నెలకొల్పటం జరుగుతుందని ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడుప్రకటించారు.

తోగూరవద్ద శరావతి ప్రాజెక్టుకు చెందిన రెండవ విద్యుదుత్పాదక యంత్రానికి ప్రారంభోత్సవం చేసిన సందర్భంలో శ్రీ నిజలింగప్ప పై విధంగా అన్నారు

ఘాజిపూర్ జిల్లాలో క్రీస్తుపూర్వపు శిథిలాలు

వారణాసి, జూన్ 21 (పి.టి.ఐ)

ఘాజిపూర్ జిల్లాలోని మవహాన్ అనేగ్రామం సమీపంలో క్రీస్తు పూర్వపు భాగటకతను వెల్లడించే పెక్కు పురావస్తు శిథిలాలు బైటపడినవి.

క్రీస్తుపూర్వం ఆరువందల సంవత్సరాలనుండి క్రీస్తుశకం 600 సంవత్సరాల వరకు వర్ధిల్లిన సంస్కృతి నాగరికతలను ఈ శిథిలాలు వెల్లడిస్తున్నాయి.

ముద్ర ఒకటి, చిల్లివాడెం ఒకటి, ఇరిగిపోట విగ్రహాలు కొన్నిశిథిలాలలో బైటపడ్డాయి. క్రీస్తుపూర్వం 600నుండి 300 సంవత్సరాల మధ్య కాలానికి చెందిన వల్లనిపాత్రలు, రాగి బాణెలు, విగ్రహాలు, ఆభరణాలుకూడా దొరికినవి శిథిలాలలో కొన్ని శుద్ధ సమలు గుర్తుకాలు కాటివని నిన్న త్రవ్వకాల స్థలాన్ని చూచివచ్చిన సంస్కృత విశ్వవిద్యాలయ అధ్యాపకుడు శ్రీ ఆర్. బి. పాండేయజ్ తెలియజేశారు.

వియత్నాంగ్ గెరిల్లాల దాడులలో ప్రభుత్వ సైన్యాలకు తీవ్ర నష్టాలు

సైగాన్ జూన్ 21 రాయిటర్

కమ్యూనిస్ట్ వియత్నాంగ్ దళాలు గత 48 గంటలలో జరిపిన రెండు దాడులలో 40 మంది ప్రభుత్వ సైనికులు మరణించడ మోపవు కూడా లేకుండా పోవడమూ జరిగింది.

ప్రభుత్వ సైనికుల రక్షణలో నున్న జాలీ లాంపై వియత్నాంగ్ గెరిల్లా దాడి జరిపి 11 మంది గాయపడ్డారు.

సైగాన్‌కు వైరుతి దిశన సుమారు 60 మైళ్ళ దూరంలో 200 మంది వియత్నాంగ్ గెరిల్లాలు ప్రభుత్వ పోస్టుపై దాడి చేయగా 11 మంది వియత్నామ్ సైనికులు మరణించారు ముగ్గురుగాయపడ్డారు 18 మంది అసు లేకుండాపోయారు. సైగాన్‌కు వాయవ్యదిశలో 66 మైళ్ళ దూరంలో మరొక దాడిలో ఏ మంది దక్షిణ వియత్నామ్ సైనికులు మరణించారు. అయిదుగురు గాయపడ్డారు. ఇద్దరు ఎమైనదీ తెలియలేదు. వియత్నాంగ్ దళాలలో ఎవరు మరణించినట్టువార్తలు లేవు వస్తుమ వౌతాదానికి చెందిన "ఓక్లహామా మాసిటి" మంది కోస్తాప్రాంతంలోని గెరిల్లా రహస్య స్థావరాలపై నేడు రెండవ రోజుకూడా బాంబులు పాగించారు.

ఎనభై శాతానికి పైగా అమెరికా విమానాలు ఉత్తర వియత్నామ్‌లో వంతెనలను కూల్చడం సైనిక స్థావరాలమధ్యతరహా కేంద్రాలను ధ్వంసంచేయడం కొనసాగించాయి. విమానాలన్నీ దెబ్బతినకుండా తిరిగి వచ్చాయి.

దానాంగ్‌నుండి వచ్చిన వార్త ప్రకారం ఒక వేలాదళ సైనికుడు మరణించినట్టు, పలుగురు గెరిల్లాలు మరణించినట్టు తెలుస్తున్నది

అమెరికా నేడు మొట్టమొదటి సారిగా ఉత్తర వియత్నామ్ మీద దాడులు జరుపడానికి స్టార్ ఫైటర్ విమానాలను ఉపయోగించింది ఈ విమానాలు ప్రమాదంలో కెల్లా అత్యంత వేగంగా ప్రయాణం చేసేవని ప్రసిద్ధి నేడు మొత్తం 97 సైనికులు దుర్మరణం పాలైనట్టు అమెరికా ప్రకటించింది.

అల్జీర్స్‌లో కాల్పులు

(1వ పేజీ తరువాయి)

కూడా ప్రెంచి రేడియో పేర్కొన్నది అల్జీర్స్‌లోని మరికొన్ని ప్రాంతాలలో పోలీసులతో ప్రదర్శకులు పోరాడుతున్నట్టుకూడా ఈ రేడియో పేర్కొన్నది. అయితే ఆ వార్తలు ధ్రువీకరించ కాలేదు.

కాస్. కాన్ స్టంటైన్. ఒరాన్ లలోకూడా అల్లర్లు జరిగినట్టు వార్తలు వచ్చాయని ఈ రేడియో పేర్కొన్నది.

జెన్ బెల్లాను ఏమిలియాలో కర్ఫ్యు యించడంవలనది విప్లవ మంతటలేనని అల్జీరియా విదేశాంగ మంత్రి ప్రెంచి రేడియో విలేకరితో అన్నారు.

ఇది ఇలా ఉండగా అల్జీర్స్‌లో ప్రభాంత నెలకొన్నట్టు అల్జీర్స్ నుండి రాయిటర్ విలేకరి ప్రాయన్నారు.

సైనికుల నేడు గస్తీకూడా తిరగలేదు. దుకాణాలు ప్రభుత్వ కార్యాలయాలు మామూలుగానే పనిచేశాయి

విప్లవ నుండలి నేడుకూడా పలు పార్టులు సమావేశమైనవి

జెన్ బెల్లా ఎక్కడఉన్నదీ మాత్రం సరిగ్గా తెలియలేదు.

నూతన ప్రభుత్వ విధాన ప్రకటన - ఇండియా హర్షం

న్యూఢిల్లీ, జూన్ 21 (పి.టి.ఐ)

నూతన ప్రభుత్వ విధానాన్ని అమోదించిన మీదట అల్జీరియా కొత్త ప్రభుత్వాన్ని ఇండియా గుర్తించినట్టు అధికార వర్గాలవారు నేడు ఇక్కడ తెలిపారు.

లాంచనంగా గుర్తించి. ప్రకటించవలసిన అవసరంలేదని ఈ వర్గాల వారు అన్నారు.

కాను అమలపరించే విధానాన్ని వివరిస్తూ తమ నూతన ప్రభుత్వం పంపిన సందేశాన్ని అల్జీరియా కొత్తాధికారి విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఝూకు అందజేశారు.

జెన్ బెల్లా ప్రభుత్వ విధానాలపై కొనసాగించాలనే నూతన ప్రభుత్వ నిర్ణయం భారత ప్రభుత్వానికి సంతోషకరమైనదని శ్రీ ఝూ తెలిపారు.

భాషా సమస్యపై ఆందోళన చేయమని అన్నాదురై ప్రకటన

మద్రాసు జూన్ 21 పి.టి.ఐ

భాషాసమస్యపై తన పార్టీ ప్రత్యక్ష చర్యకు తన ఆందోళనకు పూను కొనవలని యోచిస్తున్నదనేఆరోపణను ద్రవిడ మున్నేట్రి కజగం ప్రధాన కార్యదర్శి శ్రీ సి ఎన్. అన్నాదురై నేడు ఖండించారు.

తమిళనాడ్ కాంగ్రెస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, మద్రాస్ ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం చేసిన ఆరోపణను గురించి శ్రీ అన్నాదురై పత్రికావిలేఖరులతో అన్నారు. ఆగస్టు 15వ తేదీనుండి ఆందోళన ప్రారంభించాలని డి.ఎం.కె. యోచిస్తున్నదని తమకు సమాచారం అందినదని శ్రీ భక్తవత్సలం అన్నారు.

ఇంతకన్నా కాస్త సైనికి దూరమైన విషయం మరొకటి లేదని శ్రీ అన్నాదురై నేడుజరిగేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

భాషా సమస్యపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం డి.ఎం.కె. పార్టీకి నిస్పృహ కలిగించినమాటకాస్త సమే అతే పరిహద్దు పరిస్థితి దృష్ట్యా ఇప్పుడు ఎటి ఆందోళన జరుపరాదని డి.ఎం.కె నిర్ణయించినది.

భాషా సమస్యను ఎన్నికల ప్రాతిపదికపై ఎదుర్కొనాలని, ఇందుకు అందరూ పథం కావాలని ఆయన అన్నారు.

ప్రజాపాడు గ్రామంలో జరిగిన కొట్లాటలో ఒకని మృతి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21

గత శుక్రవారంనాడు శ్రీకాకుళం జిల్లా ప్రజాపాడు గ్రామంలోని ఇరు వర్గాల మధ్య ఏర్పడిన తగాదావలితంగా జరిగిన కొట్లాటలో ఒకరు మృతిచెందినట్టు నేడిక్కడికి అధికారవార్త అందింది ఒక వర్గానికి చెందిన 19మంది గొడ్డళ్ళు, కర్రలతో గ్రామంలో నివసించేవారిపై దాడి జరిపినట్టు వార్త తెలిసింది తగాదాలో శ్రీ గుంటిరెడ్డి కృష్ణం నాయుడు మరో ముగ్గురితో కలసి కోక్యంకల్పించుకొనగా ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఆయనను చికిత్సనిమిత్తం పార్వతీపురంలోని జనరల్ ఆస్పత్రిలో చేర్చారు. మర్నాడు ఆయన ఆస్పత్రిలో మృతిచెందారు పోలీసులు ఈ సంఘటనపై దర్యాప్తు జరుపుతున్నారు.

గత శుక్రవారంనాడు కర్నూలుజిల్లా ఆస్పగిరి గ్రామంలోని ఇరువర్గాల మధ్య తలెత్తిన సంఘర్షణ ఫలితంగా జరిగిన కొట్లాటలో పలుగురు గాయపడినట్టు నేడిక్కడికి మరోవార్త అందింది.

కోడి దొంగతనం కొట్లాటలో ఒక వ్యక్తి మరణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 21

నగరంలోని తుర్కయాంజాలులోని రెండు వర్గాలమధ్య కొట్లాటలో ఒకవ్యక్తి మరణించాడు.

కోడి దొంగతనం కొట్లాటకు కారణమైనట్టు తెలియవచ్చింది జహీరుద్దీన్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతనిని ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు. గాయాలనుండి కోలుకోలేక ఆ వ్యక్తి ఆస్పత్రిలోనే మరణించాడు.

ఈ సందర్భంలో [illegible] మంది కొంతమందిని అరెస్టు చేసి [illegible] పై జరుపుతున్నారు

శరావతి ప్రాజెక్టువద్ద రెండవ యంత్రానికి ప్రారంభోత్సవం

సి

నాలుగవ ప్రణాళికలో మెడికల్ కాలేజీలు ఆస్పత్రుల అభివృద్ధి

(ఆంధ్రభూమి ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ, జూన్ 21

ప్లానింగు కమిషన్ ప్రాధాన్యతనిచ్చిన రాష్ట్రాలలోని నర్సుకాట్లపైన ఆధారపడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, పాలుగవ పంచవర్ష ప్రణాళికా కాలంలో రాష్ట్రంలో ఉన్న వైద్య కళాశాలలను హాస్పిటళ్ళను, పటిష్టం చేసుకొని పురోభివృద్ధి కలిగిస్తుంది

ప్రస్తుతపు వైద్య కళాశాలలను ఉన్నత ప్రమాణానికి తీసుకొని రావడం రాష్ట్రప్రభుత్వపు వైద్యశాఖకు సంబంధించిన పథకంలో ప్రధానాంశమని అభిజ్ఞ వర్గాలవల్ల తెలుస్తూంది.

లోధ వారి సౌకర్యాలను విస్తృత పరుస్తూ, హాస్పిటళ్ళలోని పడకలసంఖ్యను కూడా పెచ్చు చేస్తారు.

రాష్ట్రప్రభుత్వం రాబోయే ఐదు సంవత్సరాలలో ఇంకా ఆరుజిల్లాలలో కొత్తగా జిల్లా హాస్పిటళ్ళను నెలకొల్పాలని సంకల్పించింది.

రాష్ట్రంలోని ప్రతి జిల్లా హాస్పిటలోలోను పడకల సంఖ్య వృద్ధి చేయబడుతుంది ఇటువంటి హాస్పిటళ్ళలో పడకల సంఖ్యను 250కి పెంచాలని ప్రభుత్వ ఆశయం

ఇదేవిధంగా తాలూకా కేంద్రాలలో హాస్పిటళ్ళనుకూడా అభివృద్ధిచేయాలనే యోచన వుంది ప్రస్తుతం పరిశీలిస్తున్న పథకాలనుబట్టి తాలూకాకేంద్రాలలోని హాస్పిటళ్లలో పడకల సంఖ్య 50 వరకు పెంచబడుతుంది.

పరిపాలనలో జాప్యం నివారణకు ప్రత్యేక సంఘం చర్చలు

న్యూఢిల్లీ, జూన్ 20 (పిటిఐ)

పరిశ్రమల స్థాపనకు లైసెన్సుల మంజూరులో జాప్యాన్ని తొలగించే నిమిత్తం పరిపాలనా యంత్రాంగాన్ని మెరుగు పరచడానికై కేంద్ర హోమ్ మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా అధ్యక్షతను ఏర్పాటైన ఉన్నత స్థాయి సంఘం తొలి పాఠిగా నిన్న సమావేశమైంది.

ప్రధాని శాస్త్రి సూచనపై కేంద్ర మంత్రివర్గం నియమించిన ఈసంఘంలో ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీఎస్.జి. బార్వే, మంత్రివర్గ కార్యదర్శి శ్రీ ధర్మవీర సభ్యులు.

పారిశ్రామిక ప్రగతి అవరోధంగా ఉన్న పరిపాలనా జాప్యాలను తొలగించడానికి చర్యలను సూచించడం ఈ సంఘం ప్రధాన కర్తవ్యం

నిన్నటి సమావేశంలో సాధారణ చర్చ జరిపినట్టు తెలుస్తున్నది.

తైవాన్‌లో తుపాను భీభత్సం

టోక్యో, జూన్ 20 (రాయిటర్)

తైవాన్‌లో నిన్న మొన్నటి తుపాన్ మూలాన 87 మంది మరణించారు ఇప్పుడు తుపాను జపాన్ ప్రాంతంలో ఉన్నది. అక్కడ మరో 8 మంది తుపాన్‌లో మరణించారు.

అతుల్యఘోష్ ఆరోగ్యం మెరుగు

ముస్సోరి, జూన్ 20 (పిటిఐ)

పటేల్ ఢిల్లీలో వడదెబ్బకు గురియైన శ్రీ అతుల్యఘోష్ ఇక్కడ కోలుకుంటున్నారు.

వచ్చే గురువారంనాడు తాను ఢిల్లీ వెళతానని ఆయన నేడు ఇక్కడ పత్రికా విలేకరులకు తెలిపారు.

మణిపూర్‌లోని మరి రెండు సబ్ డివిజన్లలో కాల్పుల విరమణ

నాగా శాంతి సంఘానికి ప్రధాని శాస్త్రి సూచన

కోహిమా, జూన్ 21 (యు యన్.ఐ.)

నాగా శాంతి సంఘానికి సభ్యులతో మాట్లాడుతున్నప్పుడు కాల్పులవిరమణ ఒప్పందాన్ని మణిపూర్ రాష్ట్రంలోని మరో రెండు సబ్ డివిజన్లకు విస్తరించాలన్న అభిప్రాయాన్ని ప్రధానిలాల్ బహదూర్ శాస్త్రి వ్యక్తపరచినట్టు నేడిక్కడ అధికారికంగా తెలిపినది

నాగాలాండ్ రాష్ట్రమంతటా మణిపూర్ రాష్ట్రంలోని రెండు సబ్ డివిజన్లలో, ఉత్తర కాచర్ కొండలలో 1964 సెప్టెంబర్ 6వ తేదీ నుండి ప్రభుత్వము అజ్ఞాత నాగా ఉద్యమ నాయకులు కూడా నైతిక చర్యలను విరమించారు

అయినప్పటికి మధ్య మధ్య సాయుధ సంఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి.

ఈ కాల్పుల అజ్ఞాత నాగాలు జరిపించినవేనని మణిపూర్ ప్రభుత్వము ప్రకటించగా తమ కేమి సంబంధం లేదని అజ్ఞాత నాయకులు ప్రకటించారు.

పొగాకు సేద్యానికి పెట్టుబడి లిచ్చే పథకం విస్తరణ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూన్ 21

పొగాకు సేద్యం మార్కెటింగ్‌కు పెట్టుబడి పెట్టడానికి గుంటూరు జిల్లా ఒంగోలు తాలూకాలో ప్రవేశపెట్టిన ప్రయోగాత్మక పథకాన్ని కృష్ణా పశ్చిమ గోదావరి జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో కూడా ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

ఈ పథకం సంతృప్తికరంగా అమలు జరుగుతున్నదని కృష్ణా పశ్చిమగోదావరి జిల్లాలలో కొన్ని ప్రాంతాలలో కూడా ఈ పథకం ప్రవేశపెట్టాలని ప్రభుత్వం యోచిస్తున్నదని నేడిక్కడ ఒక అధికార ప్రకటనలో తెలియజేశారు.

చవాన్ నేవల్ డాక్ యార్డ్ సందర్శన

బొంబాయి జూన్ 21 యు ఎన్.ఐ)

రక్షణ మంత్రి శ్రీ వై బి చవాన్ నేడు బొంబాయిలోని నేవల్ డాక్ యార్డ్‌ను సందర్శించారు. ఈ ప్రాజెక్టు డైరెక్టర్ జనరల్ రియల్ అడ్మిరల్ పి.కె ముఖర్జీ ఆయనకు నిర్మాణం పనులను చూపారు.

ప్రధానుల నిర్ణయాన్ననుసరించి ఎస్ క్రూమా చౌఎన్-లైతో అల్జీర్స్‌లో చర్చలు జరిపేసూచన

లండన్, జూన్ 21 (రాయిటర్)

ఆసియాఫ్రికా దేశాల మహాసభ తొలి కార్యక్రమం ప్రకారం ఈ నెల 29వ తేదీ అల్జీర్స్‌లో ప్రారంభం కాగలదని వెలువడిన ప్రకటనవల్ల ఇక్కడ దౌత్యవర్గాలవారు సర్వత్రా హర్షం ప్రకటించారు.

ప్రస్తుతం ఇక్కడ కామన్వెల్త్ ప్రధానుల సమావేశానికి హాజరౌతున్న పలువురు ఆసియాఫ్రికా దేశాల నాయకులు అల్జీర్స్ మహాసభకు హాజరుకానున్నారు.

ఆసియాఫ్రికా దేశాల మహాసభ వియత్నామ్ సమస్యతో సహా అంతర్జాతీయ సమస్యలపై చర్చ జరపగలదని భావిస్తున్నారు. వియత్నామ్‌లో పోరాట విరమణ సాధించడానికి కామన్వెల్త్ సమావేశం శాంతి బృందాన్ని నియమించడం జరిగింది

శాంతి బృందంలోని కనీసం ఇద్దరు సభ్యులు- శ్వామె ఎన్‌క్రుమా, సర్ అబూబకర్ తఫావా బలేవా అల్జీర్స్‌వెళ్ళి చైనా ప్రధాని చౌఎన్-లైని కలవనున్నారు.

వచ్చేనెల ప్రారంభంలో బృందం పర్యటన ప్రారంభంకాగలదని, ఈ సందర్భంలో శాంతి బృందం సభ్యులు పెకింగ్ హానోయ్ కూడా సందర్శించగలరని ఆశిస్తున్నారు

జిలెళ్లమూడి పంచాయతీకి నగదు బహుమతి

(ఆంధ్రభూమి విలేకరి)
గుంటూరు జూన్ 21

బాపట్ల పంచాయితీ సమితిలోగల జిలెళ్ళమూడి గ్రామానికి శ్రీ బ్రహ్మానందం సుబ్బారావు పంచాయితీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనందులకు ప్రభుత్వం ఈనెల 10వ తేదీన 2500 రూపాయల బహుమతినిచ్చింది. బాపట్ల సమితి అధ్యక్షులు శ్రీనారాయణ వేటపాలెం సమితి అధ్యక్షులుగా రొండా రామస్వామి రెడ్డి గారలు పైనందర్శంలో ఏర్పాటైన సమావేశానికి హాజరైనారు.

గుంటూరు జిల్లాలోని పంచాయితీల అధ్యక్షులందరిలోకి శ్రీ బ్రహ్మానందం సుబ్బారావు చిన్న వయస్సు గలవారు ఈ జిలెళ్ళమూడి పంచాయితీ అధ్యక్షులు మూడువందలు మాత్రమే జనాభా వెయ్యిమంది.

కామన్వెల్తు ప్రధానుల ప్రతిపాదనపై అమెరికా వైఖరి

వాషింగ్టన్, జూన్ 21 (రాయిటర్)

వియత్నాం విషయంలో నిష్పక్షం చూపాలని కామన్వెల్తు శాంతి బృందం అమెరికాకు చేసిన విజ్ఞప్తిని అంగీకరించే లేదీ కమ్యూనిస్టుల వైఖరిపై ఆధారపడి ఉన్నదని అమెరికా అధికారులు నిన్న ఇక్కడ అన్నారు.

ప్రెసిడెంట్ జాన్సన్, కామన్వెల్తు శాంతి బృందం కృషిని ప్రోత్సహించదలచుకున్నారనీ అయితే వియత్నాంగ్ దళాలు దాడులను ఉధృతం చేశాయి కాబట్టి బలప్రయోగాన్ని బలప్రయోగంతోనే ఎదుర్కొనాలనిఆయన భావిస్తున్నారని వారు చెప్పారు.

వియత్నాంలో యుద్ధ విరమణ సాధించడానికై కామన్వెల్తు శాంతి కృషిందం చేస్తున్న ప్రయత్నాలను ప్రెసిడెంట్ జాన్సన్ అభినందించడం పెకింగ్ హానోయ్ ప్రభుత్వాల వైఖరులను తెలుసుకోవడానికై అమెరికా తిరిగి ఒకసారి ఉత్తర వియత్నాంపై దాడులను ఆపివేయవచ్చన్న ఊహాగానాలకు అవకాశం కల్గించినది.

ప్రెసిడెంట్ జాన్సన్ ఈ చర్య తీసుకునేది లేదనీ, పెకింగ్ హానోయ్ ప్రభుత్వాలు కామన్వెల్తు శాంతి బృందం కృషిని ఎంతవరకు ప్రోత్సహిస్తారనే విషయంపై ఆధారపడి యున్నదని ఇక్కడఅభిజ్ఞ వర్గాలవారు భావిస్తున్నారు

శాంతి బృందానికి హనోయ్ వ్యతిరేకత

టోక్యో, జూన్ 21 (ఎ.పి)

వియత్నామ్‌లో పోరాటవిరమణ సాధనకు బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ కామన్వెల్త్ శాంతి బృందాన్ని నియమించడం, శాంతి చర్చలు జరపాలన్న అమెరికా నిర్ణయాన్ని బలపరచడానికి ఉద్దేశించిన కుట్రలని హానోయ్ అధికారవార్తా పత్రిక "నహన్ దన్" నేడు విమర్శించింది.

ఉత్తరవియత్నామ్ కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రిక అయిన "నహన్ దన్" "జాన్సన్ బంటు విల్సన్" అనే శీర్షికక్రింద వ్రాసిన సంపాదకియంలో కామన్వెల్త్ శాంతి బృందాన్ని వ్యతిరేకించింది.

నవవైనా వార్తాసంస్థకూడా అదే రోజు కామన్వెల్త్ శాంతి బృందాన్ని వ్యతిరేకించింది.

జూన్ 24న హబిబుల్లా నిరాహార దీక్ష ప్రారంభం

హైదరాబాదు జూన్ 21 (ఎ.ఎన్.ఎస్)

ఆంధ్రప్రదేశ్ వైద్యసిబ్బంది యూనియన్, హైదరాబాద్‌శాఖ ఉపాధ్యక్షుడు శ్రీ హబిబుల్లా. మెడికల్ సర్వీసెస్ డైరెక్టరు కార్యాలయంయెదుట జూన్ 24వ తేదీ సాయంత్రం 4 గంటలకు నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభిస్తారు.

సిబ్బందిలోరికలను నెరవేర్చడంలోను, ఉద్యోగ పరిస్థితులను, ఉద్యోగ పరిస్థితులను మెరుగుపరచడంలోను పరిపాలనా శాఖ అనుసరిస్తున్న శాశ్వార విధానం పట్ల అసమ్మతిని ప్రకటించడానికి శ్రీ హబిబుల్లా నిరాహార దీక్షను ప్రారంభిస్తున్నారు.

సెప్టెంబర్ 4న రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోర్కెల దినం

హైదరాబాద్, జూన్ 21 (ఎ. యన్. యస్.)

సెప్టెంబర్ 4వతేదీన దేశవ్యాప్తంగా "కోర్కెల దినం" జరపాలని రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల అఖిల భారత సంఘం నిర్ణయించింది. యీ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ వి. శ్రీరాములు నేడిక్కడ ప్రకటించారు.

ఉద్యోగులను జానిసలుగా చేసే ప్రస్తుత క్రమ శిక్షణా నియమావళిని రద్దు జీవన వ్యయానికి అనుగుణమైన కనీసవేతనం సాధించడం లక్ష్యంగా యీ "కోర్కెల దినం" జరుపబడుతున్నదని ఆయన చెప్పారు

త్రిచూరులో కలరాసోకి 75 మంది మరణం

త్రిచూర్, జూన్ 20 (పి. టి. ఐ)

కలరావల్ల ఇక్కడ 75 మంది మరణించినట్టు ప్రభుత్వ ప్రతినిధి ప్రకటించారు. జూన్ ఒకటో తేదీనుండి ప్రారంభమైన ఈ వ్యాధికి ఇప్పటివరకు 816 మంది గురియైనట్టు జిల్లాలోని వివిధ ప్రాంతాలనుండి అందిన సమాచారాలు తెలుపుతున్నాయి.

ఇంతవరకు 2 లక్షల మందికి పైగా టీకాలు వేశారు.

చైనా ప్రతినిధి వర్గం హైదరాబాదునుండి అల్జీర్స్ పయనం

హైదరాబాద్ జూన్ 21 (రాయిటర్)

వచ్చే బుధవారం నాడు ప్రారంభం కానున్న ఆసియాఫ్రికా దేశాల విదేశాంగ మంత్రుల సమావేశానికి హాజరు కావడానికి చైనా ప్రతినిధివర్గం నిన్న అక్కడనుండి అల్జీర్స్‌కు బయలుదేరింది.

చైనా ప్రతినిధివర్గ సభ్యులు ప్రధాని చౌ ఎన్ లైతో కలసి శనివారంనాడు ఇక్కడకు వచ్చారు చౌ-ఎన్‌లై నిన్న ప్రెసిడెంట్ రాధాకృష్ణన్‌తో చర్చలు జరిపారు

అల్జీరియాలో పరిస్థితిని చౌఎన్-లైకు వివరించే నిమిత్తం నిన్న ఇక్కడకువచ్చిన అల్జీర్స్‌లోని చైనా రాయబారికార్యాలయ అధికారులు చైనా ప్రతినిధి వర్గ సభ్యులతో కలసి అల్జీర్స్‌కు తిరిగి వెళ్ళారు.

కడప రేడియో స్టేషన్ కార్యక్రమాల ప్రసార కేంద్రంగా మార్పు

(ప్రొద్దుటూరు, జూన్ 20

ఆల్ ఇండియా రేడియో కడప రిలేయింగు కేంద్రాలుగా వున్నవాటిని కార్యక్రమాల ప్రసార కేంద్రాలుగా మార్చాలని సలహాచేసిన దేశవ్యాప్త పథకంలో ఒక భాగంగా కడప రిలేయింగు కేంద్రాన్ని కార్యక్రమాల ప్రసార కేంద్రంగా మార్చివేయాలని సమాచార బ్రాడ్‌కాస్టింగు మంత్రిత్వశాఖ విన్నయించింది.

పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వరరెడ్డి పార్లమెంటు సభ్యుడు శ్రీ వై. ఆదినారాయణరెడ్డి, కడప జిల్లా పంచాయతి కార్యదర్శి కడప సంచాయతి సమితి బ్లాక్ డెవలప్‌మెంటు అధికారి కడప రిలేయింగు కేంద్రాన్ని సమగ్రమైన రేడియో స్టేషన్‌గా రూపొందించాలని చేసిన అభ్యర్థనకు సమాచార బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖ సానుకూలంగా తెలిపింది.

భారతదేశమంతటి నుండియు వచ్చిన అయాచితమైన యోగ్యతా పత్రములు ఇలా తెలుపుచున్నవి

ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు పసుచిగుళ్ల బాధలను దంత క్షయమును నిలుపును

పసుచిగుళ్ల బాధలను, దంతక్షయమును నిలుపుటలో ఫోర్‌హన్స్ టూత్‌పేస్టు యొక్క అద్భుతమైన ఫలితమును యువకులు, వృద్ధులుకూడ ప్రశంసించుచున్నారు.

ఈ యోగ్యతా పత్రములను జాన్సన్ పేపర్స్ అండ్ కం., లిమిటెడ్‌వారి ఏ ఆఫీసులోనైనా చూడవచ్చును.

వారు ఏమి చెప్పుచున్నారో చదవండి

"అది నాకు ఏమి మేలు చేసినదో స్వయంగా చూచినప్పటి నుండియు నా కుటుంబీకులతో అందరూ ఇప్పుడు ఫోర్‌హన్స్‌నే వాడుచున్నారు అరోజులకు ముందు నేను పళ్ల నొప్పులు, పసుచిగుళ్ల బాధలవల్ల ఎడతెగని అవస్థ పడ్డాను ఇపుడు ఫోర్‌హన్స్ వల్లనే నా పళ్లు తెల్లగాను, దృఢంగాను వున్నవి మరియు నా పసుచిగుళ్లు ఆరోగ్యవంతంగా వున్నవి. ఇప్పటికి కొన్ని సంవత్సరములనుంచి నాకు పసుకుదుపుడు లేవు దన్యుడను! నేను మరియొక టూత్‌పేస్టును వాడుటకు కలలోనైనా తలపెట్టను"

జి ఎస్ శిష్టి

నాకు జ్ఞాపక శక్తి కలిగిన వయస్సు నుండియు ఫోర్‌హన్స్‌ను వాడుచున్నాను నిజంగా, క్షమించాలి, దానిని రోజూ వాడుచున్నబడింటే నా తలిదండ్రులనుండి, వారసత్వంగా దాని దివ్యమైన సుగుణమును తెలుసుకున్నాను పెరుగుచుండే నా పళ్లను చూచుట నాకెంతో వరదా ముల్యంగా ఎడతెగక, అనుగుణ్యంగా రోజూ ఫోర్‌హన్స్ వాడుచుండుట వల్లనే అవి అద్దమువలె వాకిట్ల వక్కాణింపవచ్చు

జి. ఎస్ కంకర్తా

నా పళ్ల అన్ని పీకింపు కుండామని నేను నిశ్చయించుకున్నాను. కాని అవి ఎంతో మంచి పళ్లు. ఇనుపట్ల మాత్రమే పాడయాయి. అప్పుడు ఫోర్‌హన్స్‌ను గురించి దరిదాపు తక్కువ ఒక ట్యూబ్ కొని నా ఇనుపట్ల రోజుకు మూడుసార్లు నేను మృదువుగా రుద్దుచుంటిని. త్వరలోనే, అవి గట్టిపడడం ప్రారంభించాయి ఇప్పుడు, నేను ఫోర్‌హన్స్ టూత్‌పేస్టును విడువకుండా వాడుకొను నిమిత్తం వాడుకొను నిమిత్తం నా పెద్దలే నా పళ్లను మీద చూడవలయును.

ఆర్ టి బొంబాయి

ఫోర్‌హన్స్ దంత వైద్యునిచే తయారు చేయబడిన టూత్‌పేస్టు

ఉచితం! "CARE OF THE TEETH AND GUMS" అనే రంగుల చిన్న పుస్తకము
దంత క్షరత గురించి చిన్న సచిత్ర పుస్తకము ఒక ప్రతి మీకు కావలసిన యెడల (తపాలా ఖర్చులు నిమిత్తం) 10 న.పై. తపాలా బిళ్లను పంపండి. డిపా. Z. 6, పేపర్స్ టెస్టింగ్ ఎక్స్‌టెన్షన్ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 1003I, బొంబాయి-1.

పేరు.....
చిరునామా.....

24 జూన్ 65 గురువారం ఉదయం 10-30 ఆటతో బ్రహ్మాండమైన విడుదల!

శ్రీవిజయలక్ష్మి సమర్పించు
పద్మశ్రీ సావిత్రి
నేనెమంచివాడు
దర్శకుడు పుల్లయ్య - సంగీతం విశ్వనాథన్ - రామమూర్తి
మాటలు, పాటలు, కథ వేంకటరమణ

దీపక్: హైదరాబాద్
నటరాజ్: సికిందరాబాద్
శ్రీనివాస్: వరంగల్

రోజూ 4 ఆటలు: 10-30, 2-00, 6-00, 9-30

—: అడ్వాన్స్ బుకింగ్ :—
దీపక్ మహల్ (హైదరాబాద్) ఉదయం 11-00 నుండి మధ్యాహ్నం 1-00 వరకు
నటరాజ్ (సికిందరాబాద్) ఆటల సమయములలో
ఇంచార్జ్: అశోక్—నిజామాబాద్
ప్రభాత్—ఖమ్మంమెట్టు

తెండరు నోటీసు

ఇసుకు మూలముగా యావన్మందికి తెలియజేయడము యేమనగా కడప జిల్లా, ఖమ్మేలు తాలూకా, మహానంది పల్లి గ్రామ పంచాయతిలో ఈ క్రింద నుదహరించిన పనిని దయటకు30-6-65 తేదీ సాయంత్రము 2 గంటలకు లోగా క్రింద చేరాలుచేసిన వారిచే గానీ, వారిచే అనుమతి పొందినవారిచే గానీ సీల్డు టెండర్లు తీసికొనబడి అదేరోజు సాయంత్రము 2 1/2 గంటలకు టెండరు దార్ల ప్రత్యక్షమున, నదరు టెండర్లు పరిశీలన చేయబడును. డిపాజిట్టు తెలిపిన - రశీదుపొంది, పదరు రశీదు టెండరు ఫారమునకు జతపరచి సంబంధములను. మిగతా వివరములు ఆఫీసు పనిచేయువేళల యందు తెలిసికొనవచ్చును.

వివరము
ముత్తనూరు, పల్లెమండి - నల్లాయపల్లి పాతిజనం జాతీయరకు రోడ్డు వేయుట.
ఎస్టిమేటు మొత్తము రు. 5000/-
దరావత్తు రు. 50/-

జి. రంగారెడ్డి
పంచాయతి అధ్యక్షులు

నేడు సాయంత్రం 4 గంటలకు
ఐ. సి. యస్. డబ్ల్యు. బహిరంగసభ
ఐ. సి యస్. డబ్ల్యు. అధ్యక్షులు
శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిగారు
ఈ సభకు అధ్యక్షత వహిస్తారు
కేంద్ర ఐ.సి.ఎస్.డబ్ల్యు. అధ్యక్షురాలు
శ్రీమతి ఎస్. క్లబ్ వాలాజాధవ్
ప్రసంగిస్తారు
ఉద్దేశించబడిన భారతీయ పిల్లల దత్తతస్వీకార చట్టానికి ప్రజానీకం మద్దతు కోసం, సంతకాల ఉద్యమం ప్రారంభించడం కోసం ఈ బహిరంగసభ నేటి సాయంత్రం 4గంటలకు హైదరాబాదులో, రెడ్ హిల్స్‌లో ఐ.సి.ఎస్.డబ్ల్యు. (కాన్సర్ హాస్పటల్) వద్ద జరుగుతుంది.

Utility
హెచ్చరిక
మెటల్ వర్క్స్ రిజిష్టర్డు
ఇందుకు సంబంధించినవారందరికీ ఇందుమూలంగా తెలియజేయునదేమనగా పైన పేర్కొనబడిన వ్యాపార పేరు మరియు డిజైను. బి కే అండ్ కే ఇండస్ట్రియల్ ఎస్టేట్. నందనగర్, హైదరాబాద్-18 చిరునామాలో ఆఫీసు మరియు వర్క్‌షాప్ కల్గియున్న వాక్లయింట్ మెటల్ వర్క్స్ యుటిలిటీ మెటల్ వర్క్స్ వారి ఆస్తి ఇంతేకాకుండా స్టీల్ వర్కుచర్ మరియు తత్సంబంధమైన వ్యాపారంనకు భారత ప్రభుత్వంవద్ద కాపీరైట్ చట్టంక్రింద పై పేరు. డిజైను రిజిష్టరు చేయబడినది

Utility
మెటల్ వర్క్స్ రిజిష్టర్డు
పై వ్యాపార పేరును. డిజైనును లేక వీటిని పోలివున్న ఇతర వ్యాపార పేరునుగాని లేక వీటినే పోలియున్నట్లు భ్రాంతిని కలుగజేయునటువంటివి లేక వీటిని పోలిన రంగులనుగాని యితరులెవరైనా ఉపయోగించినట్లు యితే, నిబంధనల పరిధిలో వాక్లయింటుయొక్క వ్యాపారమునకు చట్టరీత్యా సంక్రమించిన వర్తిత్వ హక్కులకు భంగం కలిగించినవారగుదురు. ఎవరైనా ఆ విధంగా చేస్తున్నట్లు తెలిసినచో వాక్లయింట్ ప్రోత్సాహనాలకు, పరిహారానికి సముచితమైన క్రిమినల్ సివిల్ లేక రెండు విధములుగా తగు చర్య తీసుకోబడును. వ్యక్తులు, సంస్థలు, కంపెనీలు. యీ విషయాన్ని గమనించి తదనుగుణంగా వ్యవహరించగలరు.

(సం.) ఎం. కె. నరసింహారెడ్డి,
బి ఎ, యల్. యల్ బి.,
అడ్వొకేటు మరియు అటార్నీ.

మెస్సర్స్ ముద్‌పాస్ అండ్ కో.,
6668 మార్కెట్ వీధి
సికిందరాబాద్.
ఫోన్: నెం 78951
తేదీ: 18-6-65
మెస్సర్స్. యుటిలిటీ మెటల్ వర్క్స్ తరపున.

Printed by K. B. Pattabhiram B.A. for the Proprietors of the Andhra Bhoomi Chronicle Press, 16, Sarojini Devi Road, Secunderabad. Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastry.

కార్యక్రమాలు

బుధవారం
23-6-1965

హైదరాబాద్-ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉ 6-30 మ ప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆంగ్లములో వార్తలు, 6-45వ క్షీరంజని 6-55మా క్షి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు, 7-15 సంకీర్తనం (భక్తిపాటలు) 7-30 వాద్య సంగీతం 7-45 అంబాదాస్ ఆప్టే: ఖయాల్ 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలిత సంగీతం 8-30 కారధ రామనాథన్ 9-00వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ: 11-45 ఉన్నత పాఠశాలలకు (ఉరూ) 12-05 ప్రసారసమాప్తి 12-30 కార్మికుల కార్యక్రమం (విజయవాడ నుండి రిలే) 1-00 మహిళా సమాజం స్త్రీల కార్యక్రమము 1-10 సారంగి: నిలయవిద్వాంసుడు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-10 ఉర్దూలో వార్తలు 2-20 ముసీర్ ఖటూన్, ఆర్. ఎమ్. మిశ్రా 2-30 ప్రసారసమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 ప్రస్తుతాంశం 6-20 హైదరాబాద్ బి వరె 7-00 తెలుగులో వార్తలు 7-15 హైదరాబాద్ బి వరె 7-30 చిత్రకదంబం 8-00 నాటిక ((విజయవాడ నుండి రిలే)8-30 ఉషాబిందు: గీత్, భజన్ 8-45 ఈమాసపు పాట 8-50 విరామ సంగీతం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఉర్దూలో వార్తలు9-45అంబాదాస్ ఆప్టేఖయాల్ 10-00 సవరన్ ఉర్దూలో కార్యక్రమం 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన: ప్రసార సమాప్తి ఆకగణమన.

హైదరాబాద్-బి

కడప
285.5 మీ (1120 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా: 6-00 మండి వార్తా 9-30 వరకు

వాతావరణసూచన ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

11-45 హైదరాబాద్ ఎ వరె 12-05 ప్రసార సమాప్తి.

మ: 12-30 హైదరాబాద్ ఎ వరె 1-30 వాద్య సంగీతం 1-40 హైదరాబాద్ ఎ వరె 2-01కారధ రామనాథన్2-30 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైదరాబాద్ ఎ వరె 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వరె 8-30 నేతి శ్రీరామశర్మ8-45 హైదరాబాద్ ఎ వరె 9-15 ఉర్దూలో తగ్గ వార్తలు 9-30 హైదరాబాద్ ఎ వరె 9-45 నేతి శ్రీరామశర్మ 10-30 హైదరాబాద్ ఎ వరె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి ఆకగణమన.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ 6-30 కుశోదయం, ప్రసార విశేషాలు 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 భక్తిరంజని: హైదరాబాద్ నుండి రిలే 6-55మా క్షి ముక్తావళి 7-00 తెలుగులో వార్తలు 7-15 చతురంగం 7-30 అల్లం కోటీశ్వరరావు గోటు వాద్యం 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 లలిత సంగీతం హైదరాబాద్ 8-30 హైదరాబాద్ వరె 9-00ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 మహిళా సమాజం (హైదరాబాద్ నుండిరిలే) లలిత సంగీతం 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు6-15 ప్రస్తుతాంశం (హైదరాబాద్ నుండి రిలే) 6-20 గ్రామస్థుల కార్యక్రమము7-00 తెలుగులోవార్తలు 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 వరస వినోదిని 7-45 దేవాల్‌కి ధూప్ విరామ సంగీతం 8-00 పీసపాటిరుద్రపేనుడు నాటిక 8-30ఫిల్మ్ సంగీతం8-45వాద్యబృందం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 విరామ సంగీతం9-54 లలిత సంగీతం 10-00 అల్లం లోకేశ్వరరావు 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి. ఆకగణమన.

కడప

285.5 మీ (1120 కిలోసై)

విశాఖపట్నం

322.6 మీ (930 కిలోసై)

సా: 6-00 మండి వార్తా 9-30 వరకు

69.42 మీ (4355 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)

ఉ 6-30 హైదరాబాద్ ఎ వరె 6-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వరె 9-00 మధ్య.